



ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణంలోని వివిధ ప్రైవేటు, విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపుల్లో స్థానిక మండల వ్యవసాయాధికారి వి రాము సమక్షంలో విజిలెన్స్ అధికారి, వి సుధాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ స్పెషల్ అధికారి, కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి.రమణ తనిఖీ చేశారు, తనిఖీల్లో భాగంగా విత్తనాల రిజిస్ట్రర్లు,, బిల్లులు పరిశీలించారు, ప్రైవేటు షాపులో అన్నీ రిజిస్టర్లు , బిల్ బుక్ , స్టాక్ రిపోర్ట్ పరిశీలించారు. కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ , నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలోని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎరువుల విభాగం ఎ.నర్సోజి రావు,డీలర్లు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న దృశ్యం

భూగర్భ జలాలు పెంచేందుకు ప్రణాళికలు

కలెక్టర్ ఆనంద

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో భూగర్భ జలాలు పెంచే విధంగా నూతన ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కేంద్ర భూగర్భ జలమండలి ఆధ్వర్యంలో టైర్ త్రీ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే చెక్ డ్యాములు, వాటర్ షేడ్స్ ఎక్కువ స్థాయిలో భూగర్భ జలాలు నిలవలు ఉండే విధంగా డిజైన్లు తయారు చేయాలని సూచించారు. జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖ చేపట్టే పనులు భూగర్భ జలాలు పెరిగే విధంగా సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకొని వ్యూహరచన చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి రబీ, ఖరీఫ్ సీజన్లలో సాగునీరు వినియోగించుకునే విధంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు.సూచించారు. కేంద్రీయ భూగర్భ జల మండలి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితులను తెలియజేసే ఫొటో ప్రదర్శనను ఆయన తిలకించారు. కేంద్ర భూగర్భ జలమండలి డిప్యూటీ డైరెక్టర్ జి. కష్ణమూర్తి, కేంద్ర భూగర్భ జల శాఖ శాస్త్రవేత్త రవికుమార్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసులు, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. శోభన్ బాబు, వ్యవసాయ, ఉద్యానవన, డ్వామా, డి.ఆర్.డి.ఎ, ఎపి మైక్రో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

రొట్టెల పండుగ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : రొట్టెలపండుగకు వచ్చే భక్తులకు అన్నిరకాల వసతులు కల్పనే తమ ప్రధాన లక్ష్యమని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం బారాషాహీద్ దర్గా ప్రాంతంలో రొట్టెలపండుగ ఏర్పాట్లను వివిధశాఖల అధికారులు , బారాషాహీద్ దర్గా ఛైర్మెన్ ఖాదర్ బాషా , ఫెస్టివల్ కమిటి సభ్యులతో కలసి ఆయన పరిశీలించారు.రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రొట్టెల పండుగ ఏర్పాట్లను ప్రతి నిత్యం పర్యవేక్షిస్తున్నారన్నారు. రొట్టెల పండుగలో పాల్గొనేందుకు పలు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి భక్తులు ప్రతి ఏడాది వస్తుంటారన్నారు. వారి మనోభావాలు దెబ్బతినకుండా, వారందరికీ మౌళిక వసతులు కల్పించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు. గత రెండు మూడురోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి, వర్షాలు వచ్చినాకూడా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం లోపం లేకుండా కార్పోరేషన్ అధికారులు అవసరమైన సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. రొట్టెలపండుగకు వచ్చే భక్తులకు ఇబ్బందిలేకుండా క్షేమంగా వచ్చి బారాషాహీదుల ఆశీస్సులు పొంది, క్షేమంగా తిరిగి గమ్యం చేరడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేస్తామన్నారు. ముస్లిం మత పెద్దలు, ముస్లిం నేతలు ఉన్నారు.

'ప్రపంచ జనాభా దినోత్సవం'

ప్రజాశక్తి-నెల్లూరు : భూమిపై పరిమితంగా వనరులు న్నాయని, జనాభా నియంత్రణ చేపట్టకపోతే సమతుల్యం దెబ్బతింటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టరు ఎం. పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం 'ప్రపంచ జనాభా దినోత్సవం' సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టరు పెంచలయ్య జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ములుమూడి బస్టాండ్ వరకు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, తాత్కాలిక పద్ధతులను అవలం భించడం ద్వారా జనాభాను నియంత్రించడం సాధ్యమౌతుం దన్నారు. అనంతరం అడిషినల్ డిఎంహెచ్ఓ డాక్టరు ఖాదర్‌వలి మాట్లాడుతూ కుటుంబ ప్రణాళికా బద్ధంగా ఉన్నట్లయితే సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. డిఐఒ డాక్టరు ఎ.ఉమ, డిపిఎంఒ డాక్టరు రమేష్, డిమో బి.శ్రీనివాసరావు, డిప్యూటీ డిమో కె.కనకరత్నం, ఎస్ఒ సహన , ఆర్ఎంపి, పిఎంపి సభ్యులు, ఆశాలు, బొల్లినేని, దుర్గానర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ

నెల్లూరు సిటీ : పెరుగుతున్న జనాభాను అరికట్టడంతోపాటు పర్యావరణాన్ని పెంపొందించాలని డికె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సెట్నెల్, నెహ్రూ యువ కేంద్రం, సమగ్ర శిక్ష సంస్థల సౌజన్యంతో, జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో డి.కె. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

శేషు స్కూల్లో...

నెల్లూరు : బుజ బుజ నెల్లూరు లోని శేషు స్కూల్ లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విశిష్ట అతిథులుగా బాలభవన్ డైరెక్టర్ సుభద్రా దేవి, విశ్రాంత లెక్చరర్ భారతి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ స్థానం: భవిత ,షమాషర్వాన్ ద్వితీయ స్థానం: హాఫ్స , హుజైఫా, మోనీష్ తేజ తతీయ స్థానం: వెంకట వినీల, మస్తాన్ షరీఫ్ బహుమతులు అందుకున్నారు. కరస్పాండెంట్ శేషు, ఉపాధ్యాయుని శశికళారెడ్డి మాట్లాడారు.



శేషు స్కూల్లో ...

మార్టులో అక్రమాలపై విచారణ చేపట్టాలి : ఐద్వా

ప్రజాశక్తి-నెల్లూరు

డైకాస్‌రోడ్డు సమీపంలో 'మహిళా మార్టు'లో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై జిల్లా అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఐద్వా రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం మహిళా మార్టు ఎదుట ఐద్వా రూరల్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా రూరల్ కమిటీ నాయకులు ఎస్.వరలక్ష్మి, రమమ్మలు మాట్లాడుతూ మహిళా మార్టు ఏర్పాటు నిమిత్తం పొదుపు సంఘాల సభ్యుల నుంచి సుమారు రూ.15 లక్షలు మార్టు నిర్వాహకులు వసూళ్ల చేశారన్నారు. మహిళా మార్టులు ఏర్పాటు చేసి మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చి దిద్దుతామని, అందుకు ఒక్కొక్క మహిళా గ్రూప్ నుంచి రూ.1500లు చెల్లించి భాగస్వాములు కావాలని, ఆ విధంగా చెల్లించని గ్రూపులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రయోజనాలు ఉండవని మోప్మా అధికారులు సూచించారన్నారు. మోప్మాలో భాగస్వామ్యులైన ఆర్‌పిలు, పొదుపు సంఘాలతో సమావేశం నిర్వహించి ప్రతి మహిళా నుంచి నగదు చెల్లించాలని డిమాండ్ చేసి వసూళ్లకు పాల్పడ్డారన్నారు. తాము పెట్టుబడి పెట్టిన నగదుకు లెక్కలు చెప్పాలని కోరితే పిడిని అడిగి తెలుసుకోవాలంటూ సమాధానం చెపడం ఎంత వరకు న్యాయమన్నారు. నిరుపేదలమైన తాము చెల్లించిన నగదు తిరిగి చెల్లించాలని మహిళలు డిమాండ్ చేస్తుంటే మహిళా మార్టు నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం దారుణమన్నారు. ఈ సమస్యపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించి న్యాయవిచారణ చేపట్టి మహిళలకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పొదుపు మహిళలను ఐక్యపరిచి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రూరల్ కమిటీ సభ్యులు జాకీరా, షంషాద్ పలువురు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



నిరసన తెలపుతున్న ఐద్వా నాయకులు

విఆర్ కోటలో పశుగ్రాసం వారోత్సవాలు

ప్రజాశక్తి - లింగసముద్రం : పాడి రైతులు పాల దిగుబడి కోసం వైద్యులు చెప్పిన సూచనలు, సలహాలు మేరకు చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని పశు వైద్యాధికారి డాక్టర్ వై శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండలంలోని వీరరాఘవునికోట పశు వైద్యశాలలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యధికారి డాక్టర్ వై.శ్రీకాంత్ మాట్లాడుతూ పాడి పశువుల పెంపకంలో పశుగ్రాసాలు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి పాడి రైతు తనకు ఉన్న భూమిలో కనీసం 10 సెంట్లు అయినా అధిక పాల దిగుబడి ఇచ్చే సూపర్ నేపిర్,కో -1,2,3,జొన్న, మొక్కజొన్న తదితర గ్రాసాలు సాగు చేసుకోవాలన్నారు. పచ్చిగడ్డితో పాటు 5కేజీలు ఎండుగడ్డి, సమపాళ్లలో దాన వేసినట్లుతే పాల దిగుబడి, వెన్న శాతం పెరుగు తుందనీ వివరించారు. పశు గనణ సహాయకులు మహేంద్ర, పశు సంవర్ధక సహాయకులు జె.ప్రవీణ్, ఆఫీస్ సబర్డినేట్ పి.శ్రీను, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వై శ్రీకాంత్

వికాస్ మర్మత్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన వికాస్ మర్మత్‌కు కార్యాలయం సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం జరిగిన ఆత్మీయ అభినందన వీడ్కోలు కార్యక్రమంలో కమిషనర్ వికాస్ మర్మత్ ను నగర పాలకసంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా అభినం దించారు. వివిధ విభాగాల ఉన్నతాధికారులు మాటాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విశిష్ట సేవా అవార్డులను అందుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మున్సిపల్ కార్పోరేషన్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో కమిషనర్ ను ఘనంగా సత్కరించి వినాయక ప్రతిమను బహూకరించారు. ఆర్.డి.ఒ మలోల, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, అదనపు కమిషనర్ శర్మద, డెప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సిటీ ప్లానర్ దేవీ కుమారి, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఇనాయతుల్లా ఉద్యోగ సంఘాల నాయకులు శీనయ్య, చక్రపాణి, కష్ణ కిషోర్ ఉన్నారు.



కమిషనర్‌కు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

కౌలు పత్రాలతో బహుళ ప్రయోజనాలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కౌలు పత్రాల ద్వారా కౌలు రైతులు బహుళ ప్రయోజనా లు పొందే అవ కాశాన్ని ప్రభుత్వం కల్పించిందని స హా య వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్ పేర్కొన్నా రు. తోటపల్లిగూడూరు మండలం వరిగొండ రైతు భరో సా కేంద్ర పరిధిలో గురువారం కౌలు రైతుల సమావేశం జరిగింది. మండల వ్యవసాయ శాఖ అధికారి వి.వి శిరీ ష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడిఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ (సీసీఆర్సీకార్డ్స్) క్రాప్ కల్టివేటర్ రైట్ సర్టిఫి కెట్స్ ఇందుకూరుపేట సబ్ డివిజన్లోని ఇందుకూరు పే ట మండలం లో 682, ముత్తుకూరు మండలంలో 892, తోటపల్లిగూడూరు మండలం లో1,091 వంతున మొ త్తం 2,664 పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పం పిణీ చే యడం జరుగు తుందని తెలిపారు.ఎంఇఒ శిరీష రాణి మాట్లాడుతూ నె ల్లూరు జి ల్లా జా యింట్ కలెక్టర్ మ రియు జిల్లా వ్యవసాయ అధి కారి స త్యవాణి ఆదేశాల మేరకు మండలం లోని కౌలు రైతులకు పంట సాగు ధ్రు వీకరణ పత్రాలు పంపిణీ చే స్తున్నట్లు తెలిపారు. లో బ్యాంకు అధికా రులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.



పార్టీ బలోపేతానికి కృషి : జనసేన

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జనసేన పార్టీ జిల్లా నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. స్థానిక గోమతి నగర్ లో నూతనంగా నిర్మించిన జనసేన జిల్లా పార్టీ కార్యాల యాన్ని ఆయన గురువారం ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. జనసేన నాయకులు లాయర్ శ్రీరామ్, గునుకుల కిషోర్, నాగరత్నమ్మ యాదవ్, రవికుమార్, కష్ణారెడ్డి. మునిగిరి, కష్ణయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీధర్, హరి రెడ్డి, ప్రవీణ్, ప్రసాద్ యాదవ్, చిత్తూరు రాము, గుర్రం కిషోర్, కాకు మురళి, జనసేన నాయకులు, వీరమహిళలు ఉన్నారు

రైతు బజార్‌ను నిర్వీర్యం చేశారు..

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -కందుకూరు : వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుబంధంగా ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాల్సిన రైతు బజార్‌ను గత ప్రభుత్వ పాలకులు నిర్వీర్యం చేశారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శనాస్త్రాలు సంధించారు. గురువారం సాయంత్రం స్థానిక రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన సబ్సిడీ బియ్యం, కందిపప్పు కౌంటర్లను సబ్ కలెక్టర్ జి విద్యాధరి తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. బహిరంగ మార్కెట్ లో రూ181/- ఉన్న కందిపప్పును రూ160/- 55 రూపాయలుగా ఉన్న బీపీటీలు, సోనామసూరి బియ్యం కిలో రూ48, 49 రూపాయలతో సబ్సిడీ పై వినియోగదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ప్రజలు ఎలాంటి ధ్రువపత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ సబ్సిడీ నిత్యావసరాలు దుర్వినియోగం కాకుండా వినియోగదారులకు ఒక రోజుకి ఒకరికి బియ్యం 5 కిలోలు, కిలో కందిపప్పు మాత్రమే అందజేస్తున్నట్లు చెప్పారు. ఎంఎల్ఏ రైతు బజార్ మొత్తం కలియతిరిగి దుకాణాల కేటాయింపు, విక్రయాలు జరుగుతున్న కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఇదే సందర్భంలో రైతు బజార్ లోని వ్యాపారులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంఎల్ఏ దష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్ఏ ఇంటూరి అందరితో చర్చించి సమస్యను సమన్వయంగా పరిష్కరించుకుందామని రైతు బజార్ లోని వ్యాపారులకు భరోసా ఇచ్చారు. అనంతరం అయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన రైతు బజార్ ల అభివద్ధికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయకుండా గత ప్రభుత్వం గాలికి వదిలేసినట్లు ఆరోపించారు. రైతులు పండించే పంటలు మధ్యలో దళారుల పాలు కాకుండా రైతులే నేరుగా రైతుబజార్లలో విక్రయించుకుని ఆర్థికాభివద్ధి సాధించేలా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూర్చేలా చంద్ర బాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ రైతు బజార్లను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కందుకూరు సబ్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరి. రైతు బజార్ లోని కూరగాయల దుకాణాలను పరిశీలించిన కందుకూరు సబ్ కలెక్టర్ గొబ్బిళ్ళ విద్యాధరి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. కూరగాయల ధరలు స్పష్టంగా వినియో గదారులకు కనిపిం చేలా ధరల పట్టికను పెద్దదిగా ఏర్పాటు చేయాలని రైతు బజార్ ఎస్టేట్ అధికారి పద్మనాభరావు ను సబ్ కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ ఆళ్ల వెంకట పూర్ణ చంద్రారెడ్డి, ఎన్ఫోర్స్ మెంట్ డీటీ కాటా చెంచు రామయ్య, ఎంఆర్ఐ కుంచాల నరసయ్య, వీఆర్ఓ ఐవి నాగరాజు, టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, గుర్రం మాల్యాద్రి, వడ్లమూడి సురేష్, ముచ్చు శ్రీనివాసరావు, కంకణాల వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, అల్లం వెంకటేశ్వర్లు, ముసలయ్య ఉన్నారు.



కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

వ్యాపారులకు సహకరించాలి..

రైతు బజార్ లో కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయాలు చేస్తున్న వ్యాపారులకు ఎంఎల్ఏ సహకరించాలని రైతు బజార్ లోని కూరగాయల హోల్ సేల్ వ్యాపారి పచ్చువ నవీన్ విజ్ఞప్తి చేశారు. గురువారం రైతు బజార్ కు విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వ్యాపారులు పలు సమస్యలను విన్నవించారు రైతు బజార్ లో కూరగాయల దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించే విషయంలో అనేక అవక తవకలు జరిగాయని ఫిర్యాదు చేశారు. దాదాపు 60 దుకాణాలు ఉన్న రైతు బజార్ లో 50 దుకాణాలను మాత్రమే లాటరీ ద్వారా వ్యాపారులకు కేటాయించారన్నారు. లాటరీలో దుకాణాలు పొందిన వారు ఇతరులకు అద్దెకు ఇస్తూ వాస్తవంగా వ్యాపారం చేసుకునే వారిని నష్టపరుస్తున్నట్లు చెప్పారు. పచ్చువ విజయ, షేక్ ఇమామ్ లకు కేటాయించిన దుకాణం చిన్నదిగా ఉండడంతో పక్కనే చెట్టు కింద ఖాళీగా ఉన్న స్థలంలో చిన్నపాటి పట్టలు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకున్నట్లు తెలిపారు. పదేళ్ల క్రితమే ఇక్కడ రూములు మంజూరయ్యాయని, పట్టలు తీసివేయాలని ఎస్టేట్ అధికారి తమను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వారు వాపోయారు. సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



ఎంఎల్ఎకు సమస్యలు వివరిస్తున్న వ్యాపారులు



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

పనుల్లో నాణ్యత లోపిస్తే సహించను..

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరులో 55లక్షల విలువైన పనులకు శంకుస్థాపన అభివద్ధిలో భాగంగా చేపట్టే ప్రతిపనిలో నాణ్యతా ప్రమాణాలు పాటిం చాల్సిందేనని, లేదంటే సహించేది లేదని ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు మున్సిపాలిటీ ప్రత్యేక నిధులతో పట్టణంలో 55 లక్షలతో చేపట్టబోతున్న పలు పనులకు గురువారం ఎంఎల్ఏ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. 2వ వార్డు ఉర్దూ స్కూల్ వద్ద 15.29 లక్షలతో సిసి రోడ్డు, 25వ వార్డు గాయత్రీ నగర్‌లో 25.17లక్షలతో డ్రెయినేజీ కాలువ, 32వ వార్డు చైతన్య విద్యాలయం వెనుక 14.53 లక్షలతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణాల పనులను ఆయన ప్రారంభించారు. ఎంఎల్ఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇకనుంచి అభివద్ధి పనులు వేగంగా జరుగుతూనే ఉంటాయని, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని తెలిపారు. తొలుత ఆయా వార్డుల్లో స్థానిక నేతలు ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు. ఆయా ప్రాంతాల్లో డ్రెయినేజీ కాలువలను పరిశీలించిన ఎంఎల్ఏ పారిశుధ్యంపై ప్రత్యేక దష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ కెవి కష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు పోడపాటి నాగేశ్వరరావు, దారం మాల్యాద్రి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటి ఫలితాల్లో

సత్తాచాటిన ' శ్రీ సాయి' విద్యార్థులు

ప్రజాశక్తి - ఉలవపాడు

ట్రిపుల్ ఐటీ ఫలితాలలో శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తల్లి శెట్టి హిమశ్రీ. వాయల శ్రీరూప ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ తెలిపారు. 2024 లో 10వ తరగతి ఫలితాల్లో స్టేట్ నాలుగో స్థానం సాధించిన తల్లి శెట్టి హిమశ్రీ భీమవరం, స్టేట్ ఏడో స్థానం సాధించిన వాయల స్వరూప కరేడు టెంకాయ చెట్ల పాలెం, ఇప్పుడు ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించటం చాలా గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. 2023 లో షేక్ ఆఫ్రిన్ ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ట తీసుకొచ్చారని వారు పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మౌనిక అభినందనలు తెలిపారు





వైద్యపరీక్షలపై నిర్లక్ష్యం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు

గర్భిణీలు వైద్యపరీక్షల పట్ల అలక్ష్యం వహించకూడదని, క్లిష్టతరమైన సమస్యలను వైద్యపరీక్షల ద్వారా గుర్తించి చికిత్సలు తీసుకోవడం వల్ల తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడటం సాధ్యమౌతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో మాతృమరణాల సమీక్షా సబ్‌కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డిఎంహెచ్ఓ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ వైద్యుని సలహాలు, సూచనల మేరకు క్రమం తప్పకుండా ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం గైనకాలజిస్టు డాక్టరు ఎస్ గీతాలక్ష్మి మాట్లాడుతూ తల్లి గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యే వరకు రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి డాక్టర్ రమేష్‌నాథ్, అడిషినల్ డిఎంహెచ్ఓ డాక్టరు ఖాదర్ వలి, డిఐఒ డాక్టరు ఉమామహేశ్వరి, కావలి డిప్యూటీ డిఎంహెచ్ఓ బ్రిజిత, కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టరు ప్రియంవద, సంబంధిత శాఖ వైద్యులు, డిమో బి.శ్రీనివాసరావు, డిపిహెచ్ఎన్ఓ మంజుల పాల్గొన్నారు.

నూతన క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి -ఉలవపాడు :

ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్(సిఐటియు) జనరల్ బాడీ సమా వేశం ఆ యూనియన్ అధ్యక్షులు ఎస్.డి.జహీర్ అధ్యక్షత న కరేడు రోడ్ లోని రైల్వే గేటు వద్ద జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లా డుతూ ఆటో, మోటార్ కార్మికులకు ఉరితాడుగా మారిన భారత న్యాయ సంహిత 2023,(106) చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 5,6 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియను (సిఐటియూ) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్ష, కార్య దర్శులుగా ఏ.రాజారామ్, ఎస్.కె.సుల్తాన్ లు ఎన్నిక కాగా కోశాధికారిగా వై.చిన్న(మహేంద్ర) ఉపాధ్యక్షులుగా వై.ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా ఏ సూర్య ప్రకాష్, కమిటీ సభ్యులుగా ఎస్.డి. జహీర్,సి. హెచ్. ఆంటోనీ, డి.కోటేశ్వరరావు,కె.కిషోర్, ఎస్. డి. ఖాదర్ వలి ఎన్నిక య్యారు. ఆటో వర్కర్స్ నాయకులు ఎం కోదండం, పల్లపు సుల్తాన్,నెల్లూరు. శ్రీను తోపాటు సింగరాయకొండ స్టాండ్ లోని ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వలేటివారి పాలెం- లింగసముద్రం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది. అడుగడుగునా గుంతలతో అధ్వానంగా ఉంది. గత నాలుగేళ్లుగా ఈ రోడ్డుకు కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వలేటివారి పాలెంలోని ప్రధాన రోడ్డు కావడంతో ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. దీంతో వలేటివారి పాలెం బస్టాండ్ సెంటర్ నుంచి లింగస ముద్రం వెళ్లే ఈ రోడ్డు దాదాపు అర కిలోమీటరు మేర నడిరోడ్డుపై పెద్ద పెద్ద గుంటలతో అస్తవ్యస్తంగా ఉంది. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు వర్షపు నీరంతా రోడ్డు పైనున్న గుంతల్లో నిలబడి ఈ రోడ్డు మరింత ప్రమాదకరంగా ఉంటుంది. గత నాలుగేళ్లుగా ఈ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కూడా చేయక పోవడంతో పాదచారులు సైతం పడరాని కష్టాలు పడుతున్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో రోడ్లకు తాత్కాలిక మరమ్మతులకు సైతం నిధులు విడుదల చేయలేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కనీసం ప్రధాన రహదారులకైనా మరమ్మతులు చేసి వాహనదారుల ప్రయాణ కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మరమ్మతులు చేస్తాం..

షేక్ అహ్మద్ బాషా, ఆర్ అండ్ బి ఏఈఈ - కందుకూరు

వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం రోడ్డు దుస్థితి తన దష్టిలో ఉంది.గత మూడేళ్లుగా రహదారుల మరమ్మత్తులకు నిధులు లేకపోవడంతో ఏమీ చేయలేకపోయాం.. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో వాహనదారుల అవస్థలను దష్టిలో ఉంచుకొని రోడ్ల దుస్థితిని నూతన ఎంఎల్శ్రీ దష్టికి తీసుకెళ్లాం.. సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం వీవీ పాలెం నుంచి లింగసముద్రం వెళ్లే రోడ్డు 400 మీటర్లు మేర పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ. 4 కోట్లు నిధులు అవసరముం దన్నారు. అయితే నూతన రహదారుల నిర్మాణాలకు ప్రతి ఏటా ధరలు మారు తుంటాయి. మారిన ధరలు ఈనెలాఖరుకు అమల్లోకి వస్తాయి



అధ్వానంగా ఉన్న రహదారి

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి: గత ఆదివారం , జులై 7 వతేదిన నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం, కొట్టమర్రి గ్రామంలో ఐదవ తరగతి చదివే 9 ఏళ్ల బాలికను ముగ్గురు మైనర్ బాలురు మాయమాటలు చెప్పి, తీసుకెళ్లి పాశవికంగా అత్యాచారం చేసి, హత్యచేసి గోనెసంచిలో కుక్కి, రాళ్లనేసి పంప్ హౌస్ లో పడేసిన నిందితులపై పోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించాలని కావలి ఉమెన్‌ఫోర్స్ సభ్యులు ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. సామాజిక మీడియాలో వచ్చిన వార్త బాలిక తల్లి దండ్రులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తుం దన్నారు. దుర్ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా, బాలికఆచూకీ లేకపోవడం, గ్యాంగ్ రేప్ – హత్యలకుపాల్పడిన నిందితుల పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. బాలికలను పాఠశాలలకు పంపడంలో అభద్రత నెలకొనడం " బేటీ బచావో – బేటీ పఢావో !" నినాదాలకు పరిమితమవుతున్నదని స్పష్టమవుతుందన్నారు. సామాజిక మీడియాలో పోర్న్ సైట్స్, టచ్ ఫోన్లలో చూసి, నేటి అధ్వాన్న అశ్లీలతకు నిలయమైన సినీ మాలను వీక్షిస్తూ, దుష్టభావానికి గురై కౌమార యువకులలో దారితప్పుతున్న నేటి బాలుర, యువతకు పాఠశాల దశ లో నైతిక విలువలు నేర్పుకోకపోవడం ,ఉండబడ్డ పెంపకంలో లోపం నేరాలకు ప్రేరేపిస్తూ ఇలాంటి అత్యాచారాలు హత్యలకు తెగించడాలు జరగడం సమాజానికి తీవ్రప్రమాదమన్నారు. గ్యాంగ్ రేప్ – హత్యలకు పాల్పడిన బాలురను పట్టి తెచ్చి, పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుని , బాల నేరస్తుల చట్టం ప్రకారం శిక్షించాలన్నారు. పాఠశాల విద్యలో నైతిక జీవిత సామాజిక విలువల బోధనకు సిలబస్ లో ప్రాధాన్యమివ్వాల ప్రభుత్వం ఆదేశాలివ్వాలన్నారు. పోర్న్ సైట్స్ ను నిషేధించాలన్నారు. పిల్లల పెంపకంలో నేటితరం తల్లిదండ్రులు మెలకువతో ఉండి కొడుకుల బాధ్యతతో పై జాగ్రత్త వహించాలని కావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు సి. శారద, షేక్. ఫాతిమా, టి. సుజాత, షేక్. నూర్జహాన్, టి. విద్యావతి, అరుణ, లావణ్య తదితరులు డిమాండ్ చేశారు.

పలుచోట్ల ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ...

ప్రజాశక్తి-ఉదయగిరి: గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఎం.శివ కల్యాన, ఎన్.వినీత ర్యాలీలో పాల్గొన్నారు. గురువారం స్థానిక పట్టణంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏర్పాటుచేసిన ర్యాలీలో వారు పాల్గొని సి హెచ్ సి,నుండి పంచాయతీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో సి.హెచ్.ఓ, శివ కుమారి, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకట సుబ్బయ్య, ఆరోగ్య సహాయకులు మస్తానయ్య, శ్రీనివాసులు, రబ్బాని, ఏ.ఎన్.ఎంలు నూర్జహాన్, సుప్రజ, పద్మావతి, జయమ్మఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉదయగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సీతారామపురం: వరల్డ్ పాపు లేషన్ డే ను పురస్కరించుకొని సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఈ సంవత్సరం స్లోగన్స్ బాల్యవివాహాలు వద్దు –సరైన వయస్సులో వివాహాలు ముద్దు అని, చిన్నకుటుంబం – చింత లేని కుటుంబం అని, కాన్పుల మధ్య ఎడం తల్లీబిడ్డల ఆరోగ్యం, తాత్కాలిక కుటుంబ నియ ంత్రణ పాటించండి అని నినాదాలు చేశారు. మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.స్వప్న, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

రోటరీ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలోని రెడిసన్ హోటల్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులైన ఎస్. సత్యవతి, మొగల్ సలీం బేగ్ లు ఇటీవల కావలి పట్టణ రోటరీ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులుగా ఎన్నికైనందున వారిని ఘనంగా శాలువాతో సత్కరిం చారు. ఈసమావేశంలో కావలి పట్టణ జె.వి.వి. గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వీరిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. జె.వి.వి. తన సంపూర్ణ సహకారాలను రోటరీ నిర్మాణాలకు అందిస్తూ, వారి కార్యక్ర మాలలో భాగస్వామ్యం అవు తామని తెలియజేశారు.సమావేశంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి . సుబ్బారావు కర్ల, జిల్లా రెడ్ క్రాస్, బాధ్యులుడాక్టర్.కే.మాధవ రెడ్డి, డి. రవిప్రకాష్, జె.వి.వి.ఉపాధ్యక్షులు హరినారాయణరెడ్డి, సి. కల్యాన్, జె.వి.వి. జిల్లా కార్యదర్శి జి. కళ్యాణి, సి.శారద, షేక్. ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు ఆదర్శనీయం...

ప్రజాశక్తి-అనంతసాగరం: తమ సొంత గ్రామంపై మమకారంతో ప్రవాస భారతీయులుబోయ్‌ల జనార్దన్ రెడ్డి బీసీ బాలికల వసతి గృహ విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తన సొంత నిధులతో డార్మెటరీ నిర్మించడం ఆదర్శనీయమని జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకయ్య పేర్కొన్నారు.గురువారం మండలంలోని రేవూరు బీసీ బాలికల వసతి గృహంలో గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు బోయ్‌ల జనార్దన్ రెడ్డి లక్షలాది రూపాయల సొంత నిధులతో బాలికలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా డార్మిటరీ ఏర్పాటు చేశారన్నారు.తన ధర్మపత్ని బోయ్‌ల లక్ష్మీ తేజ జ్ఞాపకార్థం తమ శ్రీ తేజో సాయి ట్రస్ట్ ద్వారా నిర్మించిన డార్మెటరీని వారి కుమార్తె బోయ్‌ల సాయి ప్రవర్తిక ప్రారంభించారు.ఈ సందర్భంగా దాతలు జనార్దన్ రెడ్డి సాయి ప్రవర్తికలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, ఏబీసీ డబ్ల్యూఓ. ఎం.శ్రీదేవి, సంక్షేమ అధికారిని మల్లీశ్వరి లు ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించారు. దాతలను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయుడు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు కంటే కాలం చాలా విలువైనదని కాలాన్ని వృథా చేయకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తన భార్య జ్ఞాపకార్థం తన భార్య పేరు తేజ జ్ఞాపకార్థం వసతి గృహంలో డార్మెటరీ నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.విద్యార్థి దశ నుంచి కష్టపడి చదివి ఉత్తమ స్థానాలు అధిరోహించాలన్నారు.కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు అల్లంపాటి వెంకటేశ్వర్ రెడ్డి, బోయ్‌ల కొండారెడ్డి , ప్రభాకర్ రెడ్డి కె.యల్లారెడ్డి, రవిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న దృశ్యం

విట్స్‌లో ఉపాధి కల్పనపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రధాన మంత్రి ఉపాధి కల్పనపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు కళాశాల ఐక్యూసి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ డైరెక్టర్ డా "గ్రేడ్.అసిస్టెంట్ డైరెక్టర్ డా" కోటి రెడ్డి, ప్రసన్నలక్ష్మి జిల్లా పరిశ్రమల శాఖాధికారి సుధాకర్, జిల్లాస్థాయి బ్యాంకుల అధికారి శ్రీకాంత్,జిల్లా గ్రామీణవిద్యుత్ అధికారి ప్రదీప్, కావలి డిఎల్‌పిఒ రాధా మాధవి లత, ఏబీసీ, ఏపీఎం కాంతారావులు పాల్గొని యువతకు స్వయం ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. వారితోపాటు వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొని " లోన్లు తీసుకునే విధానం ,పొందగలిగిన సబ్సిడీ, వివిధ అంశాలు వివరించారు.స్వయం ఉపాధి, గ్రామీణ పరిశ్రమల స్థాపనకు కావాల్సిన వివిధదశలను కూలంకషంగా వివరించారు. అధికారులు తోడ్పాటును పూర్తిగా వినియోగించుకోవాలని విట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య విద్యార్థులను కోరారు. కార్యక్రమం డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగినట్లు సంస్థ ఐక్యూసి కో ఆర్డినేటర్ డాక్టర్ గిరీష్ గాంధీ, డాక్టర్ రజ్జు లు తెలిపారు.



బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

ప్రజాశక్తి-సంగం: బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పుటకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. దువ్వూరు గ్రామంలోని గిరిజన ప్రాంత పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు గురించి వసతుల గురించి వివరించారు. నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం జానకిరామ్, మండల విద్యాశాఖ అధికారి –2 మల్లయ్య, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యుడు తాటికొండ మోహన్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఆక్రమణలో పంచాయతీ దొరువు..!

కోడూరు ప్రజల పెదవి విరుపు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రజలకు, పశువులకు ఉపయోగపడే పంచాయతీ దొరువు ఆక్రమణ పట్ల గ్రామస్తులు అగ్రహిస్తున్నారు. అక్రమణలోని పంచాయతీ దొరువును విడిపించాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామస్తులు ఊటుకూరు అవినాష్, దామవరపు దయాకర్, ఊటుకూరు దేవా, తదితరులు దొరువు ఆక్రమణపై తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని కోడూరు బిట్–1 రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెం 1105లో 2 ఎకరాలు 20 సెం ట్ల


ఆక్రమణకు గురైన దొరువు

పంచాయతీ దొరువు అక్రమణకు గురైంది. సెంట్లు భూమి వెబ్ లాండ్ అడంగల్‌లో పోరంబోకు దొరువుగా డైగ్లాట్‌లో కూడా దొరువుగా రెవి న్యూ రికార్డుల్లో నమోదవుతుంది. అదే ప్రాంతానికి చెందిన ఈ భూమిని కొందరు వ్యక్తులు దర్జాగా ఆక్రమించి చదును చేసి వ్యవసాయ సాగుబడి చేస్తుండడం పట్ల స్థానికులు మండిప డుతున్నారు. ఎంతో విలువ కలిగిన దొరువు అక్రమణతో పంచాయతీకి భారీ మొత్తంలో నష్టం కూడా వాటిల్లుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ దొరువులో నీటిని కొత్త కోడూరు గ్రామానికి చెందిన గ్రామస్తులు కర్మ కాండలు చేసుకు నేందుకు, రజకలు బట్టలు ఉతికేందుకు, అదేవిధంగా వేసవికాలంలో పశువులు తాగేందుకు వాడుకునే వారు. ఈ దొరువు అక్రమణకు గురికావడంతో మూగజీవాలకు తాగేందుకు నీరు దొరక్క అల్లాడిపోతున్నాయి. అటు కర్మకాండలు, ఇటు రజకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంచాయతీకి చెందిన ఈ దొరువు ఆక్రమ ణ పట్ల సంబంధిత శాఖల అధికారులు మౌనవ్రతం పాటిస్తుండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని, ఆక్రమ ణ చెర నుంచి పంచాయతీ దొరువును విడిపించి, పూడిక తీయించి గ్రామస్తులకు, ముఖ్యంగా పశువుల దాహం తీరేందుకు ఉపయోగ పడేలా చూడాలని గ్రామస్తు లు కోరుతున్నారు. లేకపోతే ఆందోళ న చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

పలుచోట్ల సిసిఆర్‌సి కార్డుల పంపిణీపై అవగాహన


సీతారామపురంలో


వరికుంటపాడులో


మర్రిపాడులో


ఉదయగిరిలో

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల పంపిణీ పై అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో నేటి నుంచి ఐదు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించాలని తహశీల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక తహశ్ళీల్దార్ కార్యాలయంలో మండలంలోని వీఆర్వో వీఏఏ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సీతారామపురం మండలానికి కేటాయించిన 367 పంపిణీ లక్ష్యాన్ని రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పని సరిగా పాటిస్తూ కౌలు రైతులకు సర్టిఫికెట్ ఇవ్వడం ద్వారా రైతులు బ్యాంక్ లోన్, ఈ పంట నమోదు, అన్నదాత సుఖీభవ పథకాలు పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, ఏఈఓ నారాయణ, ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్ఏ, వీఆర్వోలు వీఏఏలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

అర్హతలు కలిగిన ప్రతి కౌలు రైతుకూ గుర్తింపు కార్డులను వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ సిబ్బంది గుర్తించి ఇవ్వాలని ఇన్‌ఛార్జీ తహశీల్దార్ కృష్ణారెడ్డి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ వీఆర్వోలు వ్యవసాయ శాఖ సిబ్బందితో నిర్వహిస్తున్న సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాలలో కౌలు రైతులను గుర్తించి వారి నుండి ఆధార్ కార్డు ఏ రైతు పొలాన్ని కౌలు తీసుకున్నారో తెలుసుకొని కౌలు కార్డు చేసి ఇవ్వాలన్నారు. దీని ద్వారా కలుగు వివిధ ప్రయోజనాల గురించి వారికి పలు సూచనలు చేశారు. సర్వే చేపట్టేటప్పుడు సిబ్బంది కౌలు రైతులకు ప్రయోజనాలను వారికి అవగాహన కల్పించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కౌలు సర్టిఫికెట్ అందేలా చూడాలన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు

కౌలు రైతులకు వ్యవసాయంలో సంపూర్ణ మద్దతు అందించడంలో భాగంగా అర్హులైన వారికి పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్సి కార్డు) ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు గురువారం తహశీల్దార్ వారి కార్యాలయంలో పంట సాగుదారు హక్కు పత్రాలు జారీలో తీసుకోవాల్సిన అంశాలను తెలియజేశారు. సిసిఆర్సి కార్డు మంజూరులో భూ యజమానులకు ఉన్న అపోహలను తొలగించి కౌలు రైతులకు తమ భూమిని 11 నెలల కాల వ్యవధితో కౌలుకు ఇచ్చే విధంగా అన్ని గ్రామాలలో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని సూచించారు. సిసిఆర్సి కార్డుతో కౌలు రైతులకు కేవలం పంట సాగు చేసుకునేందుకు మాత్రమే హక్కు ఉంటుందన్నారు. దీనివలన భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. సిసిఆర్సి కార్డు కలిగి ఉండటం వలన కౌలు రైతులు ప్రభుత్వం అందించే రాయితీలు, పంట నమోదు, పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాతో పాటు పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి ప్రభుత్వం నుంచి మద్దతు లభిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి బీపీటీ 5204, కంది ఎల్ఆర్ జి –52, పొద్దుతిరుగుడు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావలసిన రైతులకు సకాలంలో అందించే విధంగా చూడాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక సచివాలయం లో రైతులకు కౌలు కార్డులు వాటి ప్రాముఖ్యత వాటికి కావాల్సిన అంశాలను వ్యవసాయాధికారి రామ్మోహన్ వివరించారు. కౌలు కార్డు కావాల్సిన రైతులు భూ యజమాని1బి జిరాక్స్ ఆధార్ జిరాక్స్ కాపీ భూ యజమాని ఫోన్ నెంబరు ,కౌలు తీసుకునే రైతు తన పాసుపోర్టు సైజ్ ఫొటో, ఆధార్ జిరాక్స్,ఫోన్ నెంబర్ తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్ .లక్ష్మిలహరి, వి.ఆర్.ఓ ఎన్ .వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

నా భూమిని ఆక్రమించారు సారూ..

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం, ముసునూరు గ్రామ సర్వే నెం.154,158,162. లలోని,2.ఎకరాల భూమిని ముక్కాల సునీత, గుర్రం నవీన లత, మాజీ ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు కలిసి దురాక్రమణ చేసి ఉన్నారని ముసునూరుకు చెందిన బాధితుడు మంగిలపూడి వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక రైల్వే రోడ్డు లోని " జర్నలిస్ట్ క్లబ్ లోఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తనభూమిని ఆక్రమించిన వారు వేల కోట్లకు అధిపతులై ఉన్నారని తెలిపారు. ఇందుకు కారకులు గ్రామ వి.ఆర్.ఒ., రెవెన్యూ అధికారులే నన్నారు. వారు రికార్డులు మార్చి, దురాక్రమణదారులకు సహకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను రెవెన్యూ కోర్టుకు వెళితే, జిల్లా కలెక్టర్ కేసును సి.సి.ఎల్.ఏ. లో పెట్టారని తెలిపారు. తాను చేసేది లేక హై కోర్టు ను ఆశ్రయించి, ఆస్తిని స్టేటస్కో ఆర్డర్ తెచ్చుకున్నానని వివరించారు. సదరు భూమిలో కోర్టు ఆదేశాల మేరకు ఎవరు ప్రవేశించ కూడదని, అయినా తన భూమిని దూరాక్రమణ దారులు కోర్టు ఆదేశాలను భేఖాతారు చేసి దురాక్రమణ చేసి ఉన్నారని తెలిపారు. ముక్కాల సునీత, గుర్రం నవీన లత లు తన భూమిలో 9 సెంట్లు భూమిని ఆక్రమించి ముసునూరులో కొత్తగా పెట్రోల్ బంక్ పెట్టారని ఆరోపించారు. అక్రమంగా తనభూమిని ఆక్రమించిన వారి నుంచి తన భూమిని నూతన ప్రభుత్వమైనా తనకు ఇప్పించాలని, కావలి ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి అయినా పట్టించుకొని, వైసీపీ మాజీ ఎం ఎల్ ఏ భారినుంచి తన భూమిని తనకు ఇప్పించాలని బాధితుడు వెంకటేశ్వరరెడ్డి కోరారు.



బాధితుడు వెంకటేశ్వరరెడ్డి

వర్కర్ల తీరుపై మండిపాటు

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రాజెక్ట్ పరిధిలోని కొందరి అంగనవాడీ వర్కర్ల తీరుపై జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని (పిడి) హేనసుజన మండిపడ్డారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ ప్రధాన కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్త్రీ శక్తి భవనంలో ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లతో సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సిడిపిఒ సూపర్‌వైజర్లు లేరని అలసత్వంతో విధులు నిర్వహిస్తున్నారని సొంత నిర్ణయాలతో అంగన్వాడి సెంటర్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీ వర్కర్లపై వచ్చిన అభియోగాలను ప్రతి ఒక్క వర్కర్ సరిచేసుకోవాలని మరలా రిపీట్ కాకూడదన్నారు. తీరు మారకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్క అంగన్వాడి వర్కర్ సమయపాలన పాటించాలన్నారు. ఇకపై ఎలాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఇన్‌ఛార్జి సిడిపిఒ పద్మావతి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ హేనసుజన



ఘనంగా 16 రోజుల పండుగ

ప్రజాశక్తి-వరికుంటపాడు : నర్రవాడ వెంగమాంబ 16 రోజుల పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం, మంచినీటి వసతులను కల్పించారు. వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్తలు డా.తుమ్మల వెంకట సురేష్ బాబు, పచ్చవ వెంగయ్య, పచ్చవ వెంకటేశ్వర్లు, పచ్చవ కరుణాకర్, వేమూరి ముసలయ్య, ఆలయ కార్య నిర్వహణ అధికారి వెట్టి గుంట ఉష శ్రీ, ఉదయగిరి సిఐ గిరిబాబు, ఉదయగిరి దుత్తలూరు ఎస్ఐలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణానికి చెందిన కీర్తిశేషులు లేబాకుల సుధాకర్ రెడ్డి, లేబాకుల వెంకట శేషారెడ్డిల పెద్ద కర్మ కార్యక్రమం లో గురు వారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొ న్నారు. 9వ వార్డులో జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొని వారికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.కావలి పట్టణం 9వ వార్డుకు చెందిన వంటేరు రమణమ్మ పెద్ద కర్మ కార్య క్రమంలో పాల్గొన్నారు. శివాలయం వీధి లోని వారి నివాసానికి వెళ్లి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామ ర్శిం చారు.. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోగోలు మండలం ఏనుగుల బావికి చెందిన పంది పెను గొండయ్య కుమార్తె ప్రవీణ ఉత్తరక్రియల కార్యక్రమంలో పాల్గొని వారి నివాసానికి వెళ్లి పాల్గొన్నారు. ఒంగోలు బస్టాండ్ సమీపంలోని ప్రవీణ నివాసానికి వెళ్లారు. ఇంకను పలువురి ఇళ్లకు వెళ్లి నివాళులు అర్పించారు.

పశుగ్రాస వారోత్సవాలు

ప్రజాశక్తి-సంగం

:మండలంలోని మర్రిపాడు గ్రామం లోని పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి సుజని పశు గ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ ఏడి జయ చంద్ర పాల్గొని పశుగ్రాసంలో రకాలు, వాటి సాగు పై రైతులకు అవగాహన కల్పించారు.పశు గ్రాసం ప్రాముఖ్యత గురించి వివరించారు.పశు గ్రాసంతో పాల ఉత్పత్తి పెంచుకుని రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు హరి రెడ్డి,పశు సంవర్ధక శాఖ సిబ్బంది,పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-కోవూరు:

ప్రతి ద్విచక్రవాహన దారుడు హెల్మెటును తప్పనిసరిగా ధరిం చాలని నెల్లూరు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ కుమార్ తెలిపారు. ఆయన గురువారం మీడి యాతో మాట్లా డుతూ స్వయంగా హెల్మెట్‌ను ధరించడంతో పాటు వారికి అవగాహన కల్పించాల న్నారు. దాతల సహకారం ఉంటే ఉచితంగా వాటిని పంపిణీ చేయాలన్నారు. ముఖ్యంగా న్యాయవాదులు, మీడియా ప్రతినిధులు నుంచే ఈ చైతన్యం కలిగితే మరింతగా ఉపయోగకరంగా ఉంటుందని


మాట్లాడుతున్న సివిల్ జడ్జి



మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

రొట్టెల పండుగకు అసౌకర్యం కలగకుండా చూడాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: నెల్లూరు లో జరుగు రొట్టెల పండుగకు వచ్చే భక్తులు ఆత్మకూరు డివిజన్‌లోని ఎఎస్‌పేట మండలంలో ఉన్న దర్గా కు వచ్చే ఆనవాయితీ ఉంది. కాబట్టి అధికారులందరూ ఎలాంటి అసౌకర్యమూ కలగ కుండా చూడాలని ఆత్మకూరు ఆర్‌డిఒ కె. మధులత అన్నారు . గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా దర్గాకు వచ్చే భక్తుల విషయం పై భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని డివిజ నల్ స్థాయి పేట మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇఇ జనార్ధన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి-దగదర్తి: కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి గెలిస్తే వెంకటేశ్వర స్వామిని పాదయాత్ర చేపడతానని మొక్కుకున్న సంద ర్భంగా గెలవడంతో తిరుమలకు మొక్కు తీర్చుకునేందుకు వెళుతున్న పాదచారులు పాద యాత్రను ఎమ్మెల్యే కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు దగదర్తి మండలం లోని కాట్రాయపాడు గ్రామం నుండి సుమారు 40 మంది పాదచారులు తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో సమీప గ్రామాల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డి.బి.ఎస్.లో పాలిటెక్నిక్ ఓరియెంటేషన్

ప్రజాశక్తి-కావలి: ఆసక్తితోనే అన్ని విషయాలు నేర్చుకోగలమని కావలి పాతవూరు మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ జి.వి. సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం జరిగిన పాలిటెక్నిక్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ఇంజినీ రింగ్ కళాశాల అనుబంధంగా పాలిటెక్నిక్ కళాశాల ఉండడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయ న్నారు. కళాశాల చైర్మన్ దామిశెట్టి. శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యా పకులు, ఆధునిక ల్యాబ్ లు అందుబాటులో ఉన్నాయ న్నారు.కళాశాల కరెస్పాండెంట్. దామిశెట్టి.సుదీర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కళాశాల పని చేస్తున్నదని తెలి పారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి. శ్యాం సుందర్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపరకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.: ఎంఎల్ఎదగుమాటి వెంకట కష్ణారెడ్డి కావలి నియోజక వర్గ శాసన సభ్యులు ఆదేశాల మేరకు గురువారం కావలి పట్టణంలోని అనేక ప్రాంతాలలో కాలువల పూడిక తీత పనులు జరుగుతున్నాయి. ఓపన్ సైట్స్‌లలో పిచ్చిమొక్కలను తొలగించడం, రోడ్లను వెడల్పు చేయించడం, ఇతర అభివృద్ధి పనులు పర్యవేక్షణ జరిపి అందుకు తగిన ఏర్పాటు చేయవలెనని అధికారులను ఆదేశించామని మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆ ప్రాంత వార్డు ఇన్‌ఛార్జులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

గంబూజియ చేపలు విడుదల..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: డెంగీ మాసోత్సవాలు పురస్కరించుకుని మండలంలోని వాసిలి గ్రామంలోని కోనేరులో వైద్య సిబ్బంది గురువారం గంభూజియ చేపలను విడు దల చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి ఖాదర్‌బాషా, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఈ హుస్సేనమ్మ, మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనూష, డాక్టర్ దేవానంద్ ఆదేశాలతో గంబుజియా చేపలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ చేపల వల్ల దోమల లార్వాలను తినడం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.లత, హెల్త్ సూపర్‌వైజర్ ఆనంద్, హెల్త్ అసిస్టెంట్ పి.నాగేశ్వరి, ఎఎన్ఎం టి.సుగుణ, ఎంఎల్ హెచ్‌పి ఆశాలు వరలక్ష్మి, జి.శివపార్వతులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో సీటు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని నందవరం మోడల్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ల వెంకట ముఖేష్ ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షఫలితాల్లో 567/600మార్కులు సాధించి ఒంగోలు ట్రిపుల్ ఐటిలో సీటు సాధిం చడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.భీమవరానికి చెందిన మనోజ్ నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీటు సాధించినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. కార్పొరేట్ పాఠశా లలకు ధీటుగాప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనచేయడమే కాక విద్యార్థులు క్రమశిక్షణతో ఉండడం వల్ల తమ పాఠశాల నుంచి ఎక్కువమంది విద్యార్థులు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించారన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయతీ యాదవపాలెం, హరిజనవాడ మధ్యలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక వికాస కేంద్రాన్ని పున: నిర్మించాలని నూకసాని శ్రీనివాసులు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు పంచాయతీలో హరిజనవాడ లో 1991లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక వికాస కేంద్రాన్ని నిర్మించారు. ఆ భవనం ఇప్పుడు శిథిలా వ్యవస్థకు చేరుకుందని, ఆ భవనం పక్కనుంచి వాహనదారులు పాదచారులు, స్కూల్ బస్సులు తిరుగుతుంటాయని, వర్షాకాలం అయినందున ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉన్నందున స్థానిక నాయకులు చొరవ తీసు కొని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలి.

మృతురాలి కుటుంబానికి పరామర్శ.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ఏనుగుల భాయి పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుకొం డయ్య కుమార్తె ప్రవీణ ఇటీవల మృతిచెందింది. ఆమె ఉత్తర క్రియలకు గురువారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పెనుకొం డయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు స్థానికులున్నారు.

డెంగీ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: వర్షాకాలం నేపథ్యంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆత్మ కూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అస్మా అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణ డాక్టర్ అస్మా ఆధ్వర్యంలో డెంగీ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల వృద్ధి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఎంపి హెచ్ఓ సుధాకర్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశాల తుది కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు సంబంధించి 2024–25 విద్యాసంవత్సరం తుది కౌన్సెలింగ్ షెడ్యూలను సాంకేతిక విద్యాశాఖ అధికారులు విడుదల చేశారని కావలి రుద్ర కోట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డా ". సుశీల్ కుమార్ ప్రియ తెలిపారు. ఈ మేరకు వివరా లను అందిస్తూ మొదటి కౌన్సిలింగ్‌కి హాజరు కాని విద్యార్థులు జూలై 11వ తేదీ గురువారం నుంచి జూలై 13వ తేదీ శనివారం వరకు మూడు రోజుల పాటు విద్యార్థులు అన్ లైన్ ప్రాసెసింగ్ కోసం ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ధవ పత్రాల పరశీలన జూలై 11వ తేదీ గురువారం నుంచి జూలై 13వ తేదీ శనివారం వరకు మూడు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. రెండవ విడత ధ్రువ పత్ర పరిశీలన నెల్లూరు వెంకటేశ్వర పాలి టెక్నిక్‌లో జరుగుతాయని పేర్కొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

:ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని పోలవరపు వేద సరస్వతి అత్యు త్తమ మార్కులు సాధించి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిందనీ ప్రధానో పాధ్యాయులు సోమవారపు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రధానో పాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు తమ పాఠశాలలో ట్రిపుల్ ఐటి సాధించిన వారు లేరన్నారు. తొలిసారిగా వేద సరస్వతి సీటు సాధించి తమ పాఠశాలకు గుర్తింపు తెచ్చిందన్నారు. సీటు సాధించిన విద్యార్థినికి శుభాశీస్సులు , ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.